క్లుప్తంగా

మహిళలు ఆర్థికంగా ఎదగాలి



డ్వాక్రా గ్రూపు మహిళలతో మాట్లాడుతున్న ఏపీఎం మంగమ్మ

రేగిడి: మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఏపీఎం పి.మంగమ్మ ఆకాంక్షించారు. శనివారం మండలంలోని రేగిడి, ఆమదాలవలస, అప్పాపురం గ్రామాల్లో స్వయంశక్తి సంఘాల మహిళలతో సమావేశమైన ఆమె ప్రభుత్వం స్వయంశక్తి సంఘాల ఆర్థిక పరిపుష్టికి చేయూతనిస్తోందని, ప్రతి మహిళా ప్రభుత్వ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలతో చిన్నచిన్న వ్యాపారాలు పెట్టుకుని, ఆర్థిక స్వావలంబన దిశగా పయనించాలన్నారు. స్త్రీనిధి ద్వారా తీసుకున్న రుణాలను క్రమం తప్పకుండా నెలనెలా చెల్లించాలన్నారు.

8,750 మందికి 'ఉపాధి'



చిన్నశిర్లాంలో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలిస్తున్న ఏపీఓ హరనాథరావు

రేగిడి: మండలంలోని 39 గ్రామ పంచాయతీల పరిధిలో 8,750 మంది వేతనదారులకు ఉపాధి హామీ పనులు కల్పిస్తున్నామని ఏపీఓ ఎస్.హరనాథరావు తెలిపారు. మండలంలోని చిన్నశిర్లాం గ్రామంలో మంగళవాని చెరువులో జరుగుతున్న ఉపాధి పనులను ఆయన శనివారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేతనదారులకు రెండు పూటలా పనులు చేయిస్తున్నామని, కొలతల ప్రకారం పనులు చేయించి, రోజుకు రూ.265 వేతనం గిట్టుబాటు అయ్యేలా చూస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ చిరంజీవి, మేట్‌లు పాల్గొన్నారు.

పశువులకు గొంతువ్యాధి నివారణ టీకాలు



నందిగాంలో పశువులకు గొంతువాపు వ్యాధి నివారణ టీకాలు వేస్తున్న ఏహెచ్‌ఏ

తెర్లాం: మండలంలోని అన్ని గ్రామాల్లోని పశువులకు గొంతువాపు వ్యాధి సోకకుండా నివారణ టీకాలు వేసే కార్యక్రమాన్ని చేపట్టామని మండల పశువైద్యాధికారి జె.నరేంద్రకుమార్ తెలిపారు. మండలంలోని తమ్మయ్యవలస, నందిగాం తదితర గ్రామాల్లో శనివారం పశువులకు గొంతువాపు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమాన్ని పరిశీలించిన ఆయన ఈ సీజన్‌లో పశువులకు ఎక్కువగా గొంతువాపు వ్యాధి సోకే అవకాశం ఉందని, దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ముందుగా వ్యాధి నివారణ టీకాలు వేసే కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. సచివాలయ పశు సంవర్థక శాఖ సహాయకులు గ్రామాల్లోకి వచ్చినప్పుడు పశువులు ఉన్న రైతులంతా వారి పశువులకు ఈ టీకాలు వేయించాలని సూచించారు. కార్యక్రమంలో సచివాలయ ఏహెచ్‌ఏలు, రైతులు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో ఎరువులు



అగ్రికల్చర్ అసిస్టెంట్లతో మాట్లాడుతున్న ఏఓ నవీన్

సంతకవిటి: ఖరీఫ్ సీజన్ సాగుకు సంబంధించి, రైతులకు అందుబాటులో ఎరువులు ఉన్నాయని ఏఓ నవీన్ తెలిపారు. శనివారం మండలంలోని తాలాడ గ్రామ రైతు భరోసా కేంద్రంలో అగ్రికల్చర్ అసిస్టెంట్లతో సమావేశమైన ఆయన మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాల్లో ఎరువుల నిల్వలు ఉంచినట్లు వెల్లడించారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఎరువులు సరఫరా చేయాలన్నారు. 950 మెట్రిక్ టన్నుల యూరియా, 350 మెట్రిక్ టన్నుల డీఏపీ నిల్వలు ఉన్నాయన్నారు. ఇప్పటికే రైతులకు పూర్తిస్థాయిలో విత్తనాలు సరఫరా చేశామన్నారు. రైతులకు సిబ్బంది అందుబాటులో ఉండి, సకాలంలో సాగు సలహాలు కూడా అందించాలన్నారు.

జనహృదయ నేత 'వైఎస్సార్'

వాడవాడలా దివంగత మహానేత వైఎస్సార్(దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి) 74వ జయంతి శనివారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ శ్రేణులు, అభిమానులు ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం రాష్ట్రానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ప్రజారంజక పాలనతో జనహృదయ నేతగా ఆయన గుర్తింపు పొందారని, ప్రజాసేవే పరమావధిగా, నిత్యం ప్రజల బాగోగుల కోసం పరితపించే వారన్నారు. ఆయన ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకం ఎంతోమందికి పునర్జన్మనిచ్చిందని, ఆయన చేపట్టిన జలయజ్ఞం ఎంతోమంది రైతుల ఆత్మహత్యలను ఆపగలిగిందని కీర్తించారు. ప్రతిఒక్కరూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా పలుచోట్ల రక్తదానం, వృద్ధులు, రోగులకు పండ్లు, రొట్టెల పంపిణీ వంటి పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారు.

– బొబ్బిలి, రాజాం సాక్షి నెట్‌వర్క్



రాజాం సిటీ: మాధవబజార్‌లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కంబాల జోగులు



రామభద్రపురం: వైఎస్సార్ సీపీ కార్యాలయంలో దివంగత మహానేత చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పిస్తున్న ఎంపీపీ లక్ష్మణరావు తదితరులు



బొబ్బిలి: వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే శంబంగి వెంకటచిన అప్పలనాయుడు



రాజాం: మారేడుబాకలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పిస్తున్న వైస్ ఎంపీపీ వెంకటేష్



రేగిడి: సోమరాజుపేట సచివాలయంలో వైఎస్సార్ జయంతి కార్యక్రమం



రేగిడి: బూరాడ పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ అప్పలనరసమ్మ, వైస్ ఎంపీపీ జగన్‌మోహనరావు



తెర్లాంలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బాబ్జీరావు, తదితరులు



వంగర బస్టాండ్ ఆవరణలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ సురేష్‌ముఖర్జీ



మెంటాడ: పిట్టాడలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ సన్యాసినాయుడు తదితరులు

డాక్టర్ వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్ ప్రారంభం

- వర్చువల్‌లో ప్రారంభించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి
- కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శంబంగి వెంకటచిన అప్పలనాయుడు హాజరు



రిబ్బన్ కట్‌చేసి, అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శంబంగి

బొబ్బిలి: స్థానిక పశుసంవర్థక శాఖ డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయం ఆవరణలో కొత్తగా ఏర్పాటు చేసిన డాక్టర్ వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను వర్చువల్‌లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. ఇదే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే శంబంగి వెంకటచిన అప్పలనాయుడు రిబ్బన్ కట్ చేసి, ల్యాబ్ భవనం ప్రారంభించి, శిలాఫలకం ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్ ముందుచూపుతో వ్యవహరించే మహోన్నతమైన నాయకుడు అని, ఆయన ప్రవేశపెడుతున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో ఏళ్ల పాటు ప్రజలకు గుర్తుండిపోయేవన్నారు. నాటి టీడీపీ రైతేరాజు నినాదం నోటి మాటకే పరిమితమైతే, ప్రస్తుతం అధికారంలోని వైఎస్సార్ సీపీ ఆ మాటను నిజం చేస్తోందన్నారు. రైతు భరోసా పథకం ద్వారా సాగుకు ఆర్థికసాయం, వైఎస్సార్ పొలంబడి ద్వారా సాగులో మెలకువలు, సలహాలు సూచనలు, రైతు భరోసా కేంద్రాల ద్వారా రాయితీపై సకాలంలో విత్తనాలు, ఎరువుల సరఫరా, వ్యవసాయ యంత్రాలు, ట్రాక్టర్ల పంపిణీతో పాటు పంట క్రయవిక్రయాలు వంటివి ప్రభుత్వం చేస్తోందన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి రోజున నిర్వహిస్తున్న రైతు దినోత్సవం సందర్భంగా ఈ ల్యాబ్‌ను ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఇది కూడా రైతుల కోసమేనన్నారు. పరిపాలనలో సీఎం జగన్ తండ్రికి మించిన తనయుడిగా పేరు తెచ్చుకుంటున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లోనూ ఇదే ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో పశుసంవర్థక శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఆర్.సీలయ్య, మున్సిపల్ చైర్మన్ ఎస్వీ మురళీ కృష్ణారావు, ఎంపీపీ ఎస్.లక్ష్మి, ఏఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్లు బి.శ్రీనివాసరావు, టి.పార్వతి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు ఎస్.వేణుగోపాల నాయుడు, మున్సిపల్ వైస్ చైర్మన్లు మురళి, రమాదేవి, ఏడీలు శ్యామసుందరరావు, విష్ణు, జెడ్పీటీసీ రామారావు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా పథకాలు

- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యే శంబంగి వెంకటచిన అప్పలనాయుడు



మహిళకు సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే శంబంగి

బొబ్బిలి: కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ఒక్క సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని పిరిడి గ్రామంలో శనివారం పర్యటించిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లిన ఆయన నాలుగేళ్లుగా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం వివరించారు. ఏవైనా సమస్యలున్నా, అర్హులై ఉండి ఎవరికైనా పథకాలు అందకపోయినా వెంటనే తెలియజేయాలన్నారు. ఈ క్రమంలో పలువురు ఆయన దృష్టికి తీసుకువచ్చిన చిన్నచిన్న సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. దేశంలోని మరే రాష్ట్రంలో అమలుకానన్ని పథకాలు మన రాష్ట్రంలో అమలవుతున్నాయన్నారు. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా సీఎం జగనన్న ప్రజారంజక పాలన కొనసాగిస్తున్నారన్నారు. ప్రతీ ఇంటికి లబ్ధి జరిగేలా పథకాల రూపకల్పన, వాటి అమలు రాష్ట్రంలో జరుగుతోందన్నారు. ఇప్పటివరకు అమలైన పథకాల్లో ఏ ఒక్క పథకంలోనూ ఇంత వరకు అవినీతి జరిగిన దాఖలాలు లేవన్నారు. ఇదే ప్రభుత్వ పారదర్శక పాలనకు నిదర్శమన్నారు. మరోసారి ఇదే సంక్షేమ పాలన కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లో ఇదే ప్రభుత్వాన్ని ఆశీర్వదించి, సీఎం జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ శంబంగి లక్ష్మీవేణుగోపాలనాయుడు, సర్పంచ్ తుట్ట వరలక్ష్మి, ఎంపీడీఓ పోతుల రవికుమార్ పాల్గొన్నారు.

రాష్ట్రంలో ప్రజారంజక పాలన

- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యే కంబాల జోగులు, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్



ఇంటింటికీ వెళ్లి, ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే జోగులు, ఎమ్మెల్సీ విక్రాంత్

రేగిడి: రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో ప్రజారంజక పాలన కొనసాగుతోందని ఎమ్మెల్యే కంబాల జోగులు, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని పాతచెలికానివలస, ఎం.డోలపేట గ్రామాల్లో శనివారం పర్యటించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లిన వారు నాలుగేళ్ల ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం వివరించారు. ఏవైనా సమస్యలున్నా, అర్హులై ఉండి ఎవరికైనా పథకాలు అందకపోయినా వెంటనే తెలియజేయాలన్నారు. ఈ క్రమంలో పలువురు వారి దృష్టికి తీసుకువచ్చిన చిన్నచిన్న సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు అధికారులను ఆదేశించారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి, ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా పథకాలు అమలు చేయడం జరుగుతోందని, ప్రతీ ఇంటికి ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి జరుగుతోందన్నారు. మరోవైపు సచివాలయాల పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఏ ఇంటికి వెళ్లినా ప్రభుత్వంపై ప్రశంసలు కురిపిస్తుండడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఇదే సంక్షేమ పాలన కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లోనూ వైఎస్సార్ సీపీనే మళ్లీ అధికారంలోకి తీసుకురావాలని వారు కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు టి.అచ్చెన్నాయుడు, వి.జగన్‌మోహనరావు, తహసీల్దార్ టి.కల్యాణచక్రవర్తి, సర్పంచ్‌లు బి.కృష్ణ, పి.అప్పలనాయుడు, ఎంపీటీసీ వి.శ్రీనివాసరావు, రేగిడి పీఏసీఎస్ అధ్యక్షుడు ఎస్.పెంటన్నాయుడు పాల్గొన్నారు.

రేపటి నుంచి ఉచిత యోగా శిక్షణ తరగతులు

రాజాం: స్థానిక తెలగవీధిలోని విద్యానికేత్ స్కూల్ వద్ద వికాస తరంగణి రాజాం శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 10 నుంచి 19వ తేదీ వరకు ఉచిత యోగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు వికాస తరంగణి సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి టీటీవీ రమణమూర్తి, వికాస తరంగణి రాజాం శాఖ కో–ఆర్డినేటర్ అమనాన నీలకంఠం ఓ ప్రకటనలో శనివారం తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 5 గంటల నుంచి 6.30 గంటల వరకు ఈ శిక్షణ ఉంటుందన్నారు. సూర్యనమస్కారాలు, నిల్చొని వేసే ఆసనాలు, కూర్చొని వేసే ఆసనాలు, బోర్లాపడుకుని వేసే ఆసనాలు, ప్రాణాయామాలు, ధ్యానం నేర్పుతామని వివరించారు. ఆరోగ్యకరమైన జీవన విధానానికి, దీర్ఘకాలిక వ్యాధుల నుంచి ఉపశమనానికి ఈ శిక్షణ తరగతులు ఉపయోగపడతాయన్నారు. ప్రజలు ఈ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాలకు ఫోన్ నంబర్ 9440562524ను సంప్రదించాలని కోరారు.

రక్తదానానికి యువత ముందుకురావాలి

- రక్తదాన శిబిరంలో జిల్లా పౌర వేదిక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి



రక్తదానం చేస్తున్న యువతతో జిల్లా పౌర వేదిక అధ్యక్షుడు బాబ్జి

తెర్లాం: జిల్లాలో నెలకొన్న రక్తం నిల్వల కొరతను యువతే తీర్చాలని, రక్తదానానికి యువత ముందుకు రావాలని జిల్లా పౌర వేదిక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి కోరారు. శనివారం స్థానిక కల్యాణ మండపంలో మెగా రక్తదాన శిబిరం, ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. దత్తి సత్యనారాయణ వెల్ఫేర్ అసోసియేషన్, మాతృభూమి సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు యువతీ, యువకులు పాల్గొని, రక్తదానం చేశారు. అనంతరం వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని రోగులకు రక్తం అత్యవసరమైన సమయంలో రక్తం దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మరికొంతమంది రక్తం అందక మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితి అర్థం చేసుకుని, స్వచ్ఛంద సంస్థల సహాయంతో మాతృభూమి సేవా సంఘం ఇప్పలవలస గోపాలరావు, ఎన్.వి.ఎన్ బ్లడ్ బ్యాంక్ అధినేత తాడేపల్లి నాగేశ్వరరావు సంయుక్తంగా వైద్యశిబిరాలు, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి, తమవంతు సేవలందిస్తుండడం అభినందనీయమన్నారు. రక్తదానంపై ఎంతోమందికి అపోహలు ఉన్నాయని, రక్తం దానం చేస్తే ఆరోగ్యం చెడిపోతుందని అనుకుంటారన్నారు. నిజానికి రక్తమిస్తే ఆరోగ్యానికి చాలా మంచిదన్నారు. ప్రతీ 3 నెలలకు ఒకసారి రక్తదానం చేయొచ్చన్నారు. కార్యక్రమంలో ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు ఈశ్వరప్రసాద్, గ్రామీణ వైద్యుల సంఘం నాయకులు సునీల్, మహేష్, నాగరాజు పాల్గొన్నారు.

విత్తనశుద్ధితో తెగుళ్ల నివారణ



పాగిరిలో బీజామృతంతో విత్తనాలు శుద్ధి చేస్తున్న రైతులు

రాజాం సిటీ: బీజామృతంతో విత్తనశుద్ధి చేయడం ద్వారా పంటకు పట్టే చీడపీడలు, తెగుళ్లను నివారించవచ్చని ప్రకృతి వ్యవసాయం పీఆర్‌పీ రమాదేవి తెలిపారు. శనివారం మండలంలోని పాగిరి గ్రామంలో బీజామృతంతో విత్తనాలు శుద్ధి చేయడంపై అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ ఈ విధానం ద్వారా విత్తనం నుంచి గానీ, నేల నుంచి గానీ పంటకు తెగుళ్లు, చీడపీడలు పట్టవన్నారు. అలాగే మొలకశాతం పెరుగుతుందని, తద్వారా పంట దిగుబడి అధికంగా వస్తుందన్నారు. వీటితో పాటు విత్తనానికి కావాల్సిన పోషకాలు అందుతాయన్నారు. ప్రకృతి వ్యవసాయంలో భాగంగా తయారు చేసిన బీజామృతం అన్ని ఆర్‌బీకేల్లో అందుబాటులో ఉన్నాయన్నారు. వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఐసీఆర్‌పీ పి.వెంకటరమణ, రైతులు పాల్గొన్నారు.

12న కొబ్బరిచిప్పల వేలం

రాజాం సిటీ: స్థానిక బస్టాండ్ ఆవరణలోని నవదుర్గ ఆలయంలో ఈ నెల 12వ తేదీన కొబ్బరి చిప్పల వేలంపాట నిర్వహించనున్నామని ఈఓ పొన్నాడ శ్యామలరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. భక్తులు సమర్పించిన కొబ్బరికాయలో సగభాగం వసూలు చేసుకునే హక్కుకు సంబంధించి, ఈ వేలం నిర్వహించడం జరుగుతుందన్నారు. అధిక మొత్తంలో ఈ పాటను దక్కించుకున్న వారికి ఈ నెల 13 నుంచి 2025 జూలై 14వ తేదీ వరకు కాలపరిమితి ఉంటుందన్నారు. వేలంపాటలో పాల్గొనాలకునే వారు ముందుగా రూ.20 వేలు డిపాజిట్ చేయాలని తెలిపారు. పాట దక్కించుకున్నవారు పాడిన మొత్తంలో సగం సొమ్మును వెంటనే చెల్లించాలన్నారు. మరిన్ని వివరాలకు కార్యాలయం పనివేళల్లో సంప్రదించాలని కోరారు.

ఇసుక తరలిస్తున్న వాహనాల పట్టివేత

రాజాం సిటీ: అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు వాహనాలను స్థానిక పాలకొండ రోడ్డులో శనివారం పట్టుకున్నామని ఎస్ఈబీ ఎస్ఐ పిచ్చేశ్వరరావు తెలిపారు. పాలకొండ మండలంలోని యరకారాయపురం నుంచి వస్తున్న టిప్పర్, రేగిడి గ్రామ సమీపంలోని నాగావళి నది నుంచి ఇసుకను తీసుకువస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని, వాటిని పోలీసుస్టేషన్‌కు తరలించామన్నారు. ఎస్ఈబీ ఎస్ఐ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ కె.రవికుమార్ వెల్లడించారు.

సంక్షిప్తంగా...

ఆటపాటలతో కూడిన విద్య

రేగిడి: మండలంలోని ఉంగరాడ అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యనందిస్తున్నారు. శనివారం అక్కడి ప్రీస్కూల్ విద్యార్థులకు ఆంగ్లపదాలు పలకడం, చదవడం నేర్పించారు. పుస్తకంలోని బొమ్మల ఆధారంగా, ఆటపాటల ద్వారా విజ్ఞాన విషయాలు నేర్పుతున్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

సంతకవిటి: ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఎస్ఐ బుడుమూరు లోకేశ్వరరావు సూచించారు. శనివారం స్థానిక పట్టణంలోని ఆటోడ్రైవర్లతో మాట్లాడిన ఆయన పరిమితికి మించి ప్రయాణికులను తీసుకువెళ్లకూడదన్నారు. వాహనంతో రోడ్లు మీదుకు వచ్చేటప్పుడు వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలు బండిలోనే ఉంచుకోవాలని తెలిపారు. మద్యం తాగి వాహనం నడపరాదన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

వంగర: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడం జరుగుతోందని ఎంపీపీ ఉత్తరావెల్లి సురేష్‌ముఖర్జీ అన్నారు. కొత్తగా ఎంఈఓలుగా నియమితులైన వై.దుర్గారావు, పి.ప్రవీణ్‌కుమార్ శనివారం ఎంపీపీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన వారిని అభినందించి, మండలంలో విద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. వెనకబడిన పిల్లల విద్యాప్రగతికి చర్యలు తీసుకోవాలన్నారు.

లోతుగెడ్డలో జగనన్న సురక్ష సర్వే



లోతుగెడ్డలో జగనన్న సురక్ష సర్వే నిర్వహిస్తున్న దృశ్యం

మెంటాడ: మండలంలోని లోతుగెడ్డ గ్రామంలో జగనన్న సురక్ష సర్వే శనివారం నిర్వహించారు. వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి, ప్రభుత్వ పథకాల అర్హులను గుర్తించడంతో పాటు ఎవరికైనా కుల, ఆదాయ, జనన, మరణ తదితర ధ్రువపత్రాలు కావాలోనన్న విషయం అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని పరిశీలించిన ఎంపీడీఓ తివిక్రమ్ పక్కాగా సర్వే చేపట్టి, అర్హులకు ప్రభుత్వ పథకాలు, ధ్రువపత్రాలు అందేలా చూడాలని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎస్.భీమారావు, వైఎస్సార్ సీపీ నాయకుడు ఎస్.పి.నాయుడు పాల్గొన్నారు.

